క్లుప్తంగా

హరినామ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు



ఊట్కూరు: తిరుమలలో హిందూ ధర్మ ప్రజ చార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖం డ హరినామ సంకీర్తన కార్యక్రమంలో శుక్ర వారం బిజ్వార్ ఆంజనేయస్వామి భజనమం డలి సభ్యులు పాల్గొన్నారు. భజన మండలి వారు ఏటా హరిసంకీర్తన కార్యక్రమంలో పాల్గొంటుంటారు. ఈ ఏడాది 11 మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొనడం పునర్జన్మ సుకృతం అని తెలిపారు. భక్తులు సుధాకర్‌రెడ్డి, నర్సింహ, నాగిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో వసతులు కల్పించాలి

అమరచింత: మండలంలోని పాంరెడ్డిపల్లే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయని వెంటనే వస తుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎబివైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. తరగతి గదులకు తలుపులు, కిటికీలు లేక గదులు కూడా అధ్వాన్నంగా ఉన్నాయ న్నారు. పాఠశాలలు తెరవక ముందే వసతులు కల్పించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

అమరచింత: అకాల వర్షాలతో మామిడి పండ్లు రాలి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకో వాలని ఎబికేఎస్ జిల్లా కోశాధికారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మండలంలోని ధర్మపురం లో శుక్రవారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం ప్రారంభమవు తున్న తరుణంలో అన్ని రకాల ఎరువులు, విత్త నాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని లేని పక్షంలో రైతు తరపున ఆం దోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనం తరం ఎబికేఎస్ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో దేవేందర్, మహేందర్, శ్రీను పాల్గొన్నారు.

డీకే అరుణను ఎంపిక చేయడంపై హర్షం

నర్వ: పాలమూరు ఎంపీ డీకే అరుణకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్‌టేటీవ్ కమి టీ తెలంగాణ చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించ డంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చే శారు. ప్రధాని, ఎంపీ డీకే అరుణకు కీలక బా ధ్యతలు అప్పగించడంతో తెలంగాణకు గుర్తిం పు వస్తుందన్నారు. ఈ పదవీతో ఎఫ్‌సీఐ బలో పేతం, ఆహార ఉత్పత్తులు, ధాన్యం సేకరణలో నూతన ఒరవడిని తీసుకొచ్చేలా డీకే అరుణ కృ షి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపాలిటీ కమిషనర్ శశిధర్ అన్నారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలో పారిశుధ్య కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే కుక్క కాటు గురైతే తీసుకో వాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.

వంతెన లేక నరకయాతన



నీటి ప్రవాహంలో వాగు దాటుతున్న రైతులు (ఫైల్)

- నిత్యం పారుతున్న నీటితో రాకపోకలకు అంతరాయం
- వాగు దాటేందుకు ఇబ్బందులు పడుతున్న తళంకేరి గ్రామస్తులు
- హైలెవల్ వంతెన నిర్మించాలని వినతి

మాగనూర్: మండలంలోని తళంకేరి గ్రామస్తులను వాగు కష్టాలు వెంటాడుతున్నాయి. సంగంబడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వైడెక్టర్ నుంచి నిత్యం వాగులోకి నీరు వస్తుండటంతో పాటు పైనుంచి కూడా నిరంతరం నీరు ప్రవహిస్తుండటంతో చిన్న వాగు నిరంతరం పారుతూ ఉంటుంది. దీంతో మం డలంలోని తళంకేరి–నేరడగండొడ్డి గ్రామాల మధ్య రాకపోకలకు ఈ వాగు అడ్డుగా మారింది. అత్యవ సర సమయాల్లో రాకపోకలు సాగించాలంటే విద్యా ర్థులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

నిలిచిపోతున్న రాకపోకలు

ఈ వాగుపై గతంలోనే లోలెవల్ వంతెన నిర్మిం చారు. అయితే నిర్మాణంలో నాణ్యత లోపించడం తో వంతెన పూర్తి అయిన ఏడాదికే వరదలకు కొట్టు కుపోయింది. దీంతో దాదాపుగా 11 ఏళ్ల నుంచి రాకపోకలు సాగించలేక ఇరు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా తళంకేరి గ్రామం నుంచి ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థుల పరిస్థితి మరి దారుణంగా తయా రైంది. నిత్యం పారుతున్న నీటిలోనే ప్రయాణం చేస్తుండటంతో కొన్ని సందర్భాల్లో పుస్తకాలు మొత్తం తడిచిపోతున్నాయని వాపోతున్నారు.

అన్నదాతల అవస్థలు

తళంకేరికి చెందిన పలువురు రైతుల పంట పొలాలు వాగుకు అవతలి పక్కన ఉన్నాయి. దీంతో వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం వాగులో నుం చే వెళ్లాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో వాగులో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో పొలాలకు వెళ్లలేక పనులు మానుకుంటున్నారు. నీరు తక్కు వగా ఉన్న సమయంలో వెళ్తూ ప్రమాదాలకు గుర వుతున్నారు. పంటలు కూడా నష్టపోతు నష్టాలు చవిచూస్తున్నారు. అనేక సార్లు ఈ వంతెన విష యమై ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి హై లెవల్ వంతెన నిర్మించి తమ కష్టాలు తొలగించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం



తళంకేరి–నెరడగండొడ్డి గ్రామల మధ్య వంతెన సమస్యపై ఉన్నతాధికారు లకు ఇది వరకే ప్రతిపాద నలు పంపించాం. వంతెన నిర్మాణం కోరకు రూ.12 కోట్లు నిధులు అవసరమని ప్రాథమిక అంచ నాకు వచ్చాం. నిధులు మంజూరు అయిన వెం టనే వంతెన నిర్మాణం పనులు ప్రారంభిస్తాం.

– మారుతీ, పీఆర్ ఏఈ, మాగనూర్

వంతెన నిర్మించాలి



గ్రామంలోని సుమారు 50 మంది రైతుల పొలాలు వాగుకు అవతలివైపు ఉన్నాయి. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు పదిహేను కిలోమీటర్ల చుట్టూ తిరిగి వెళ్తున్నాం. అదే సంబంధిత అధికారులు కొత్త వంతెన నిర్మిస్తే చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు.

–రాజు, తళంకేరి గ్రామస్తుడు

వాహనాలు రావడం లేదు



వాగు ఉధృతిగా ప్రవహిస్తున్న రోజుల్లో తళంకేరి మీదుగా నెరడగండొడ్డి గ్రామానికి ఏ వాహనాలు కూడా రావడం లేదు. ద్విచక్రవాహనాలపైపై వెళ్లే అవకాశం కూడా ఉం డదు. దీంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. కావున అధికారులు స్పందించి హైలెవల్ వంతెన నిర్మించి తమ కష్టాలు తీర్చాలి.

– బస్వరాజు, నేరడగండొడ్డి గ్రామస్తుడు

గ్రూప్‌–2కు ఎంపికైన గుడెబల్లూర్ యువకుడు



చంద్రశేఖర్

కృష్ణా: మండలంలోని గుడె బల్లూర్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే యువ కుడు గ్రూప్‌–2కు ఎంపిక య్యాడు. బుధవారం రాత్రి విడుదల చేసిన ఫలితాల్లో 288వ ర్యాంక్ సాధించి 1:1 లిస్టులో చోటు సంపా దించాడు. చంద్రశేఖర్ 2019లో ఎస్‌జీటీకి ఎంపికై ప్రస్తుతం మాగనూర్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తు న్నాడు. ఈ క్రమంలో రెండేళ్ల నుంచి గ్రూప్స్‌కు ప్రిపేర్ అయి ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో సత్తా చాటాడు.

799వ ర్యాంకు సాధించిన ఉపాధ్యాయురాలు

నారాయణపేట రూరల్: మండలంలోని బొమ్మన్ పాడు పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న నేహ అనే ఉపాధ్యాయురాలు ఇటీవల జరిగిన గ్రూప్‌–2 పరీ క్షల్లో 361 మార్కులతో 799 ర్యాంకు సాధించి బుధ వారం రాత్రి విడుదల చేసిన 1:1 జాబితాలో చోటు సంపాదించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరుగు తున్న శిక్షణ శిబిరంలో ఆమెను ఎంఈఓ బాలాజి శాలువాతో సన్మానించి అభినందించారు. రాష్ట్రంలో చాలా ఉన్నత పదవుల్లో స్థానం పొందిన వారిలో చాలా వరకు ఉపాధ్యాయ వృత్తి నుంచి వెళ్లినవారే ఉన్నారని, టీచర్లు గ్రూప్స్‌లో ఎంపిక కావడం ఎం తో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరా రు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్య క్షుడు రఘువీర్, పాఠశాల హెచ్‌ఎం భాగ్యరాజ్, టీచర్లు రాఘవులు, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌పీలు సత్యనారాయణ, లాలప్ప, వెంకటేష్, కేశవులు, నర్సింహులు, రాజేష్, జయశ్రీ పాల్గొన్నారు.



నేహను సన్మానిస్తున్న ఎంఈఓ బాలాజీ

హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎంపీ



లైట్లను ప్రారంభిస్తున్న ఎంపీ అరుణ

మరికల్: మండలంలోని పస్పులలో ఎంపీ నిధు లతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి లో భాగంగా రూ. 2.50 లక్షలతో గ్రామంలో నూత న హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎంపీకి వినతిపత్రం అందజేత

మండలంలోని పెద్దచింతకుంటకు వెళ్లే ప్రధాన రహదారి రైల్వే వంతెన కింద ఉన్న సీసీ రోడ్డు గుం తలమయంగా మారిందని పునరుద్ధరణ చేయా లని, అలాగే స్టేజీ నుంచి గ్రామంలోకి వచ్చే దారిలో వీధి దీపాలతో పాటు సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. చెరువు కట్ట విస్త రణ, ప్రాథమిక హెల్త్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, నాగురావు, లక్ష్మీకాంత్ రెడ్డి, నర్సన్‌గౌడ్, వేణు, రమేష్, రాజేష్, తిరుపతిరె డ్డి, శ్రీరామ్, దేవేందర్‌గౌడ్, కేశవులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అంబాజీ

దామరగిద్ద: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన బోధన అందిస్తున్నామని, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని దామరగిద్ద జూనియర్ కళా శాల ప్రిన్సిపల్ అంబాజీ, సీనియర్ అధ్యాపకులు రాంరెడ్డిలు కోరారు. శుక్రవారం మండల కేంద్రం లో బాపన్‌పల్లి, దామరగిద్ద గ్రామాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ కళాశాలల్లో గల సదుపాయాలపై అవగా హన కల్పించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. నిరుపేద విద్యా ర్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో కళాశాల సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



ఆత్మకూర్: క్రీడాకారులు గ్రామీన ప్రాంతాలకే పరి మితం కాకుండా జాతీయ స్థాయి క్రీడల్లో రాణిం చాలని మాజీ ఎంపీపీ డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, బంగారు భాస్కర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ కోరారు. శుక్రవారం స్థానిక జాతర మైదానంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. పోటీల్లో విజయం సాధించే మొదటి జట్టుకు రూ.50,116, రెండో బహుమతి రూ.30,116 నగదుతో పాటు సీల్డులను అందజేయ నున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నిర్వాహ కులు బంగారు ప్రకాష్, అఫ్రోజ్, అస్లాం, కోచ్ ఖాదర్ పాల్గొన్నారు.

పస్పులలో మార్మోగిన శివనామస్మరణ

మరికల్: మండలంలోని పస్పుల గ్రామంలో నూత నంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవం సం దర్భంగా శివ నామస్మరణతో గ్రామం మార్మోగిం ది. ఈ సందర్భంగా బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్యన నూతన ఆలయంలో గౌరి శంకర శివలింగ, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యం, నాగదేవతలు, నవగ్రహ సహిత, ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహిం చారు. అలాగే మరో ఆలయంలో మైసమ్మ, నాభి శిలా, బొడ్రాయి ప్రతిష్ఠాపన కూడా నిర్వహించారు. ఎంపీ డీకే అరుణ, డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపిం చారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



శివాలయం ఎదుట ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన చేస్తున్న గ్రామస్తులు

అమృత్ 2.0 పనులు వేగవంతం



అమరచింత: పట్టణంలో రూ.11 కోట్లతో చేపట్టిన అమృత్ 2.0 వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులు వేగంగా కొనసాగు తున్నాయి. పట్టణంలోని దశమికట్టతో పాటు జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకుల నిర్మాణాలు బేస్ లెవల్ వరకు వచ్చినట్లు మెగా కంపెనీ మేనేజర్ నరాల శ్రీనివాసులు తెలిపారు. ఐదు లక్షల లీటర్లు, 6 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు వాటర్ ట్యాం కులతో పాటు పట్టణంలో 10 కిలోమీటర్ల మేరకు పైప్‌లైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. పైప్‌లైన్‌తో పాటు కుళాయి కనెక్షన్‌లను రెండేళ్లలో పూర్తి చేసి పట్టణ ప్రజలకు తాగు నీటిని అందిస్తామన్నారు.

పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

అమరచింత: జిల్లాలో ముందస్తు అడ్మిషన్లు చేపట్టిన ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ముం దస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం డీఈఓ కార్యాలయ సూపరిండెంటెంట్‌కు వినతిప త్రాన్ని అందించారు. ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న టీచర్లను ఇంటింటికి పంపిం చి విద్యార్థులను జాయిన్ చేయించేలా ఒత్తిడి చేయడం సరికాదన్నారు. జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలు అవలం భిస్తున్న ఈ విధానాలపై జిల్లా విద్య శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకో వాలన్నారు. లేకపోతే ఆందోళనలు ఉధృ తం చేస్తామని పీడీఎస్‌యూ నాయకులు పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ధన్వాడ క్రీడాకారులు



ధన్వాడ: ఈ నెల 25 నుంచి 28 వరకు మధ్యప్రదే శ్‌లోని అల్పన్ అకాడమీ ఇండోర్ సిటీలో జరగ నున్న 31వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల నెట్‌బాల్ పోటీలకు ధన్వాడ గ్రామానికి చెందిన శైలజ, శివకుమార్ ఎంపి కయ్యారని జిల్లా నెట్‌బాల్ సంఘం అధ్యక్ష కార్యద ర్శులు డా.రామ్మోహన్‌గౌడ్, అంజద్‌అలీ ఒక ప్రకట నలో తెలిపారు. వీరు ఈ నెల 15 నుంచి 18 వరకు జనగాం జిల్లాలో జరిగిన 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా నుంచి ప్రతినిధ్యం వహించి ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

రోడ్డుపై గుంత.. రాకపోకలకు ఇబ్బంది

మాగనూర్: మండలంలోని కెనాల్ కాలువపై మట్టి కుంగిపోవడంతో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఓబ్లాపూర్ గ్రామానికి వెళ్లాలంటే ఈ మార్గం గుండా వెళ్లాల్సిందే. నిత్యం పదుల సం ఖ్యల వాహనాలతో రద్దీగా ఉండే రహదారిపై గుం త ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారినా సం బంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరగకుండా కొందరు గుంతలో చెట్ల కొమ్మలు వేసినప్పటికీ ఆద మరిచి అటువైపు వెళ్తే ప్రమాదం తప్పదు. ఇప్పటికై నా అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.



కెనాల్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంత

సూచిక బోర్డులు కరువాయే

మాగనూర్: గ్రామీణ రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.కోట్లు కేటాయిస్తోంది. అయినా అధి కారులు మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని అడవి సత్యరం–కోల్పూర్ గ్రామాల మధ్య రహదారిలో ఓ మలుపు ప్రమాదకరంగా మారింది. అయినా పంచాయతీ అధికారులు అక్కడ ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రమాదాలు జరిగే అవ కాశం లేకపోలేదని వాహనదారులు పేర్కొం టున్నారు. ఇప్పటికై నా అధికారులు స్పందించి మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



అడవిసత్యరం గ్రామ సమీపంలో ప్రమాదకరంగా మలుపు

ప్రమాదాలకు నిలయంగా చౌరస్తా



ట్రాఫిక్ పోలీస్ లేని మరికల్ చౌరస్తా

- స్పీడ్ బ్రేకర్లు లేక వరుస ప్రమాదాలు
- గడిచిన 15 రోజుల్లో ఇద్దరి మృతి

మరికల్: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. గడిచిన 15 రోజుల వ్యవధిలో నాలుగు ప్రమాదాలు చోటుచేసు కోగా ఇద్దరు మృతి చెందారు. అలాగే ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ప్రధానంగా రాయచూర్, హైదరాబాద్, నారాయణపేట రహదారులను సూచించే మరికల్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్, సిగ్నల్, సూచిక బోర్డులు లేకపోవడంతో వాహన దారులు సడెన్‌గా తమ వాహనాలను మళ్లించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. గత 15 రోజుల క్రితం చౌరస్తా సమీపంలో బైక్ ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన మరవక ముందే నడి చౌరస్తాలో వారం రోజుల క్రితం టిప్పర్ ముందు వెళ్తున్న బైక్ అదుపుతప్పి కిందపడడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ నెల 21 అర్ధరాత్రి సమయంలో ఇదే చౌరస్తాలో లారీ, ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టుకోవడంతో ఇరు వురు డ్రైవర్లు గాయాలతో బయటపడ్డారు. శుక్ర వారం ఉదయం ఇక్కడే కూరగాయల దుకాణం దగ్గర ఆటోను బైక్ ఢీకొనడంతో బైక్‌పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఇలా ప్రధాన చౌరస్తాలో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో పోలీస్ శాఖ, గ్రామ పంచాయతీ సిబ్బందితో నారాయణపే ట, రాయిచూర్–హైదరాబాద్ రోడ్ల ఇరుపక్కల ఉన్న చిరు వ్యాపారుల షెడ్లు, డబ్బాలు, తోపుడు బండ్లను తొలగించారు. అయితే ట్రాఫిక్ నిబంధన లకు విరుద్ధంగా చౌరస్తాలో మూడు రోడ్లకు ఇరువై పులా బైక్‌లు నిలపడం వల్ల ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. మరో పక్క ప్రతి సోమవారం మరికల్‌లో జరిగే వారాంతపు సంతా రోజు చౌరస్తా ప్రాంతం అంత వ్యాపారులు, వినియోగదారులతో కిక్కిరిసి ఉంటుంది. ఈ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్‌ను ఏర్పాటు చేస్తే ప్రమాదాలను తగ్గించేం దుకు అవకాశం ఉంటుందని గ్రామస్తులు పేర్కొం టున్నారు.

స్పీడ్ బేకర్లు లేకపోవడమే కారణం

ప్రధానంగా మరికల్ మీదుగా రాయచూర్–హైద రాబాద్ వెళ్లే వాహనాలు అతివేగంతో వెళ్లడం వల్ల, చౌరస్తా సమీపంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానం గా మూడు పట్టణాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఈ చౌరస్తాలో వాహనాల వేగం నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు వేస్తే ప్రమాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుంది. లేకుంటే ప్రమాదాల సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

నివారణ చర్యలు చేపట్టాం

చౌరస్తాలో ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచే సుకోవడంతో నారాయణపేట, రాయచూర్–హైదరాబాద్ రోడ్లకు ఇరువైపులా చిరు వ్యాపారుల షెడ్లను తొలగించి ట్రాఫిక్ రద్దీ లేకుండా నియంత్రించాం. అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడి స్పీడ్ బేకర్లు వేయించేం దుకు చర్యలు తీసుకుంటాం. ప్రమాదాల నివారణ కోసం అక్కడ ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేస్తాం.

–రాము, ఎస్ఐ, మరికల్

నీటి పొదుపుపై అవగాహన కల్పించండి



అమరచింత: నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవ గాహన కల్పించడంలో మెప్మా ఆర్పీలు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రవిబాబు అన్నారు. అమృత్ 2.0లో భాగంగా పట్టణంలోని పెద్ద చెరువును మెప్మా సిబ్బందితో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీరు వృథా కాకుండా కాల్వల ద్వారా నేరుగా చెరువులోకి చేరే విధంగా ముందస్తు పూడిక తీత పనులు చేపడుతున్నట్లు సిబ్బందికి కమిషనర్‌కు సూచించారు.కార్యక్రమంలో మెప్మా కోఆర్డినేటర్ యువరాజు, ఆర్పీలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాకు తరలిరండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: జాతీయ గ్రామీణ ఉపా ధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 26న కలెక్టరేట్ ముందు చేపట్టిన ధర్నాకు పెద్ద ఎత్తున కూలీలు తరలిరావాలని సీఐటీయూ జిల్లా కార్య దర్శి బలరాం డిమాండ్ చేశారు. శుక్రవారం మండ లంలోని అప్పిరెడ్డిపల్లిలో జరుగుతున్న ఉపాధి పనుల కేంద్రాలకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ధర్నాను విజయవంతం చేయాలని కూలీలకు సూచించారు. రోజు వారి కూలిని రూ.600కు పెం చాలని, ఏడాదిలో 210 దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో నాయకులు నరహరి, పవన్, కూలీలు పాల్గొన్నారు.

‘ఉపాధి’ కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

దామరగిద్ద: ఉపాధిహామీ కూలీల పెండింగ్ బిల్లు లను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కారి ్మక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి శివకుమార్ సమక్షంలో శుక్రవారం మండలంలోని కందెన్‌పల్లి, క్యాతన్‌పల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనుల కేంద్రాల వద్దకు వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రోజు కూలి రూ.600కు పెంచాలని అలాగే పనిదినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కూలీల సమస్యలపై ఈ నెల 26న చేపట్టిన చలో కలెక్టరేట్ ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో రవి, ఎల్లప్ప, నర్సింహ పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు